## త్యాగశీలి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి




**కావలిరూరల్, మే 7 ప్రభాతవార్త** స్వాతంత్ర్యపోరాటంలో బ్రిటీష్ వారికి ఎదురొడ్డిపోరాడిన త్యాగశీలి అల్లూరి సీతారామరాజు యువతకు స్ఫూర్తిదాయకమని లోక్అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి వెంగళరావునగర్‌లోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల ఆవరణంలో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు దేశంకోసం అశువులుబాసి నేటికి 100 ఏళ్లు నిండాయని తెలియచేశారు. గిరిజనుల హక్కులకోసం బ్రిటీష్‌పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా మన్యం ప్రాంతంలో పోరాడిన యోధుడని వారి దేశభక్తిని కొనియాడారు. అల్లూరి విశాపట్నంలో జన్మించి ఆ ప్రాంత గిరిజనుల పక్షాన బ్రిటీష్‌వారిపై తిరుబాటు నిర్వహించి బ్రిటీష్‌సైన్యం తుపాకీగుళ్లకు గురై మరణించడం తెలుగుప్రజలకు తీరనిలోటు అని ఆవేదన చెందారు. నేటి యువత దేశభక్తిని తెలుసుకుని దేశప్రగతికి తోడ్పడాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాంసుధాకర్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించడం జరిగింది. ఉపాధ్యాయులు నిరంజని, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరావునగర్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు



**కావలిరూరల్, మే 7 ప్రభాతవార్త** హైకోర్టువారి ఆదేశాలమేరకు కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎ.గీతావాణి సూచనల మేరకు కావలి మండల న్యాయసేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో కావలి వెంగళరావునగర్ 25వ వార్డు సచివాలయం దగ్గర మేడే వారోత్సవాలలో భాగంగా బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో లీగల్‌సెల్‌మెంబర్, న్యాయవాది ఇసకల సాయిప్రసాద్ మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు ఫైనాన్స్ సంస్థల దగ్గర నగదును తీసుకునేటపుడు ఖాళీ ప్రామిసరీనోటు, ఖాళీ చెక్కులు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేశారు. చెడు అలవాట్లకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియచేశారు. లోక్అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి మాట్లాడారు. పేదలకు ఉచితంగా న్యాయసహాయం లోక్అదాలత్ ద్వారా పొందవచ్చునని, తమ పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 29వ వార్డు వైసిపి ఇన్‌చార్జి పెనుమల్లి టిడిపిలో చేరిక



**కావలి, మే7 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 29వ వార్డు వైసిపి ఇన్‌చార్జి పెనుమల్లి అశోక్ బుధవారం వైసిపిపార్టీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సమక్షంలో ఆయన టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే దగుమాటి టిడిపి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని హామీ ఇచ్చా రు. పెనుమల్లి అశోక్ టిడిపిలో చేరడంతో ఆ వార్డులో వైసిపికి షాక్ తగిలినట్లయింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మాజీ ఎఎంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, పాల్గొన్నారు.

## వైభవంగా పంచముఖ ఆంజనేయస్వామి గ్రామెత్సవం



**బుచ్చి మే 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కనిగిరి రిజర్వాయర్ వద్ద శ్రీకనకదుర్గా పోలేరమ్మ తల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ రమా సహిత వీర వెంకట సత్యానారాయణస్వామి, శ్రీపంచముఖ అభయ ఆంజనేయస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట ,మహాకుంభాభిషేకం పురస్క రించుకొని పంచముఖ ఆంజనేయస్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమం కుమారస్వామి నేతృత్వంలో నిర్వహించారు. ఈనెల 8 వ తేది పంచముఖ ఆంజనేయస్వామి శ్రీ వీర వెంకటసత్యనారాయణస్వామి వారి విగ్రహప్రతిష్ట సందర్భంగా శిలలను గ్రామోత్సవం నిర్వహించినట్లు కుమారస్వామి తెలిపారు.భక్తులు పెద్దఎత్తున పాల్గొని గ్రామోత్సవంలో విగ్రహాలను దర్శించుకున్నారు.

## అమృతపథకం పైలాన్‌ను కూల్చింది మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

### ప్రతాప్‌రెడ్డి నటనచూసి కమల్‌హాసన్ కూడా ఆశ్చర్యపోతారు

### ప్రతాప్‌రెడ్డిపై మండిపడ్డ తెలుగుతమ్ముళ్లు



**కావలి, మే 7 ప్రభాతవార్త** అమృతపథకం పైలాన్‌ను కూలుస్తానని చెప్పి మరీ కూల్చింది మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కాదా.. అని తెలుగు తమ్ముళ్లు ప్రశ్నించారు. బుధవారం కావలి టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో టిడిపి పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నేతలు కండ్లగుంట మధుబాబునాయుడు, తిరివీధి ప్రసాద్, దేవరకొండ శ్రీను, జనసేన సీనియర్ నేత సిద్దులు మాట్లాడారు. పడగొట్టినవాళ్లు విలేకరులైతే కేసులుండవా.. అని వారు ప్రశ్నించారు. 2019-24 మధ్యకాలంలో కావలిలో భారతరాజ్యాంగం అమలైందా.. అని వారు ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నటన చూసి కమల్‌హాసన్ కూడా ఆశ్చర్యపోతారని ఎద్దేవా చేశారు. అప్పటి కేంద్రమంత్రి వెంకయ్యానాయుడు సహకారంతో 2019లో కావలి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి వందకోట్ల వ్యయంతో చేపట్టిన అమృతపథకం పైలాన్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. 2020 సంవత్సరం ఏప్రిల్ 11వ తేది కావలి ఎఎం బేకరీ సెంటర్‌లో నిర్మించిన అమృతపథకం పైలాన్‌ను ధ్వంసం చేసి నామరూపాల్లేకుండా కనీసం శిథిలాలు కనబడకుండా వైసిపి నాయకులు, కొంతమంది విలేకరులు చేయడం జరిగిందన్నారు. పైలాన్ కూల్చిన విలేకరులపై కేసులు పెట్టకూడదా.. విలేకరులైతే కేసులుండవా.. అని వారు ప్రశ్నించారు. అమృతపథకం పైలాన్ ధ్వంసం చేసింది నిజమా, కాదా అంటూ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని ప్రశ్నించారు. ప్రతాప్‌రెడ్డి ప్రమేయంతో ఆ కేసు దర్యాప్తు జరగకుండా కేసును మూసివేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 2019-24 మధ్యకాలంలో కావలిలో భారతరాజ్యాంగం నడిచిందా అని వారు తెలిపారు. దళితులపై, విలేకరులపై, సామాన్యులపై దాడులు చేయించింది మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కాదా అని వారు ప్రశ్నించారు. ప్రశ్నించిన అనేకమంది టిడిపి నాయకులపై అక్రమకేసులు నమోదుచేయడం జరిగిందన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులపై ఉన్న అక్రమకేసులు వైసిపి నాయకులపై ఉన్నాయా అని వారు తెలిపారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారన్నారు. 2019-24లో ఒక చీకటి అధ్యాయం అని తెలిపారు. డబ్బే వ్యామోహంగా పనిచేసిన ఏకైక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. 2సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కావలికి చేసిన అభివృద్ధి శూన్యమని ప్రతాప్‌రెడ్డిపై మండిపడ్డారు. పోలీసు, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలనుండి డబ్బులు వసూలు చేసిన ఘనుడు ప్రతాప్‌రెడ్డి అని తెలిపారు. కరోనా సమయంలో వ్యాపారస్తులనుండి భారీగా వసూళ్లుచేసిన ఘనత కూడా ప్రతాప్‌రెడ్డికే దక్కిందన్నారు. రౌడీయిజం గురించి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఉంటే ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. వడ్డీతో సహ చెల్లించడానికి తిరిగి ఆయన గెలిస్తే కదా అని సవాళ్లు విసిరారు. కూటమి పాలనలో పది నెలల్లోనే అవినీతి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి స్వంత నిధులు వెచ్చించి ప్రజాసేవ చేస్తున్నారని, కక్ష తీర్చుకోవడం ఆయనకు తెలియదన్నారు. పది సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే చేయలేని అనేక అభివృద్ధి పనులను దగుమాటి కృష్ణారెడ్డి పది నెలల్లోనే అభివృద్ధి చేసిచూపించారన్నారు. కావలిని అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే దగుమాటి లక్ష్యమన్నారు. కావలిలో పైలాన్ కూల్చినచోటే వందడుగుల ఎత్తులో జాతీయ జెండాను స్థాపించడం జరిగిందన్నారు. జలదంకి ఎంపిపిగా కృష్ణారెడ్డి పోటీచేసే సమయంలో పూర్తి మెజార్టీ ఆయనకే ఉన్నదని, కిడ్నాప్‌లు చేసిందెవరో అందరికి తెలుసునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ప్రతి పథకం అమలుచేసితీరుతామన్నారు. పైలాన్ కూల్చివేయడంలో సబంధం లేకపోతే ఆ విషయాన్ని కావలి శివాలయం కోనేరులో మునిగి చెప్పాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. లేకుంటే వెంటనే పోలీసులకు ప్రతాప్‌రెడ్డి సరెండర్ కావాలన్నారు. ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమంలో కావలి పట్టణ ప్రజలు ఎమ్మెల్యే దగుమాటికి బ్రహ్మరథం పట్టారన్నారు. ప్రతి వార్డులో ఆయన పర్యటించి స్థానికంగా సమస్యలు తెలుసుకుంటూ సత్వరం పరిష్కరిస్తున్నారన్నారు. వ్యక్తిగత విమర్శలకు స్వస్తిచెప్పి కావలి అభివృద్ధికి సహకరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, హజరత్, వల్లేరు వెంకట కిరణ్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, అభిసాగర్, ఆళ్ల శ్రీను, అన్సర్, కమర్‌బాబు, ఫైడి హర్ష, అల్‌హర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరని ఉదయగిరి అడవులు.. పట్టించుకోని ఫారెస్టు అధికారులు



**ఉదయగిరి, మే 7, ప్రభాతవార్త** వెలిగొండ నల్లమల అటవీ ప్రాంతంలో అంతర్భాగమైన ఉదయగిరి కొండలు నిత్యం అగ్గిరాజుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా అటవీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు తప్ప పరిసర గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటు వంటి అడవిలో తిరిగే వ్యక్తులను మందలించగటం ఏమి చేయకుండా క్షేత్ర స్థాయి అధికారులు అడవి ప్రాంతానికి వెళ్లకుండా ఉండటం వలనే అడవులకు నిప్పులు పెడుతున్నారని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న టీఏలు, డీఏలు దిగమింగుతూ ఉద్యోగానికి పంగనామం పెడుతూ అడవులను గాలికి వదిలేశారంటూ ఆరోపిస్తున్నారు. అటవీ అధికారులు ఈ వేసవి కాలంలో కరెక్ట్‌గా విధులు నిర్వహిస్తే అడవులకు నిత్యం నిప్పు ఎందుకు పడుతుందంటూ గ్రామీణ ప్రాంత ప్రజలు సందేహ పడుతున్నారు. ఈ ఉదంతంపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరపాలని కోరుతున్నారు.

## గంగమ్మ తల్లి ఆలయ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



**ఉదయగిరి, మే 7, ప్రభాతవార్త** మం డల పరిధిలోని గండిపాలెం జలాశ సమీపంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఎంపీపీ నిధులు రూ.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. వైస్ ఎంపీపీ గుంటుపల్లి మాల కొండయ్య చౌదరి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య సూచనల మేరకు ఇంజనీరింగ్ అధికారులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాక్‌కి బుద్ధి చెప్పిన ఆపరేషన్ సింధూర్



నెల్లూరు, మే 7, ప్రభాతవార్త-వైద్యం భారతదేశానికి విరోధంగా కుట్రలు పన్నూతూ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చే పాకిస్థాన్‌కి ఈ దాడి గట్టి హెచ్చరిక అని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ అన్నారు. పహల్గావ్ దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతి భార్య నుదిటి సింధూరాన్ని చెరిపివేసిన ఉగ్రవాదుల తీరుకు భారత సైన్యం ఘాటైన ప్రతీకారం తీర్చిందని ఇది నయా భారత్, కళ్ల ముందే కలల్ని ధ్వంసం చేసిన వారికి ఇదే సమాధానం. ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన భారత భద్రతా దళాలకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వీర జవాన్ల ధైర్యానికి, సమర్థతకు జోహార్లు, ఉగ్రవాదుల కవ్వింపు చర్యలకు మౌనంగా ఉండే రోజులు పోయాయని భారత్ కన్నెర్ర చేస్తే పాకిస్థాన్ నేలమట్టమవుతుందనే విషయాన్ని భారత సైన్యం మరోసారి నిరూపించిందని, ఈ విజయం దేశ ప్రజలందరికి గర్వకారణమన్నారు.

## ఆధారాల సేకరణలో శాస్త్రీయ పద్ధతులు అవలంభించాలి

### జిల్లా యస్‌పి జి.కృష్ణకాంత్



**నెల్లూరు క్రైమ్, మే 7, ప్రభాతవార్త :** నిందితులకు సరైన శిక్ష పడేందుకు నేరస్థలం నుండి శాస్త్రీయ పద్ధతిలో ఆధారాల సేకరణే క్రియాశీలకమని జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ పేర్కొన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై, జిల్లాలో పని చేస్తున్న దర్యాప్తు అధికారులకు, ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక నేరాలను ఆధునిక పద్ధతుల్లోనే ఎదు ర్కోవాలని, విచారణ సాంకేతికతను సమర్థంగా వినియోగించగలిగితేనే నేరస్థులను శాస్త్రీయంగా, చట్టపరంగా ఎదుర్కొనగలమని వివరించారు. అందుకే ఆధారాల నిర్వహణ శాస్త్రీయంగా జరగాలని, ప్రతి అధికారి తన బాధ్యతగా దీనిని తీసుకోవాలని సూచించారు. నేరం జరిగే తీరు ఆధారంగా కొన్ని క్లిష్టతరమైనదిగా, మరికొన్ని సులభతరంగా ఛేదించే విధంగా ఉంటాయని, కానీ ఒక నేరం జరిగిన తీరును బట్టి అది ఏ విధం గా జరిగింది, దానిని ఎవరు చేశారు, నేరానికి దారి తీసిన అంశాలు మొదలైనవి తెలుసుకునేందుకు ప్రతి పోలీసు అధికారి సంపూర్ణ నిష్ణాతుడు కావాలని, సేకరించిన ఆధారాలను నిపుణుల పరీక్షలకు పంపే వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. కృత్రిమ మేధస్సు ఎలా విచారణలలో ఉపయోకంగా మారుతుందో వంటి అంశాలపై చర్చించారు. ఫ్యూచర్ పోలీసింగ్ కోసం ఇవి తప్పనిసరి టూల్స్‌గా మారుతాయని అభిప్రాయపడ్డారు. వర్కుషాపులో పాల్గొన్న ఫోరెన్సిక్ నిపుణులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు. ఫోరెన్సిక్ నిపుణులు జయశ్రీ శ్రీరాం, శ్రీరాములు రెడ్డి , కె.శిరీష, వి.వెంకటేశ్వరరావు, జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## తాళిబొట్టు ప్రధానం చేసిన మాలేపాటి రవీంద్రనాయుడు



**దగదర్తి, మే 7, ప్రభాతవార్త** దగదర్తిలోని అరుంధతి వాస్తవ్యులు గద్దె వెంకటేష్- సుబ్బమ్మల కుమారుడు గద్దె వెంకట రమణయ్య వివాహ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటిరవీంద్రనాయుడు వారి కుటుంబసభ్యులకు తాళిబొట్టును ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాలేపాటి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితో పాటు టీడీపీ శ్రేణులు హజరత్, పట్టిగుంట గోపాల్, సుబ్బయ్య, రవీంద్ర, బాబు, సీనయ్య, సురేష్, కంచర్ల శోభన్, జనార్ధన్, ఖాజా తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకులకు సర్వేపల్లి ఎమ్మెల్యే పరామర్శ



**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త** పొదలకూరు మండలం దుగ్గుంటలో అనారోగ్యానికి గురై కోలుకుంటున్న ఈతముక్కల బాబు నాయుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా..త్వరగా కోలుకుని ప్రజల్లోకి రావాలని ఆకాంక్ష....అనారోగ్యంతో బాధపడుతూ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాళెం పంచాయతీకి చెందిన టీడీపీ నేత ఇంగిలేల విశ్వేశ్వర్ కి పలకరింపు..ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా...మెరుగైన వైద్యం అందించాలని సూచన..

## కార్పోరేట్ స్థాయిలో జిమ్ ఏర్పాటు చేయడం అభినందనీయం

### - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి మే 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లాంటి చిన్న టౌన్‌లో మహానగరాల స్థాయిలో డాక్టర్ ప్రత్యూషా నాగార్జున, రోహిత్ ఇంతపెద్ద జిమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కోవూరు శాసనస భ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అభినందించారు. బుచ్చిరెడ్డిపాళెం జొన్నవాడ రోడ్డు సెంటర్‌లో రాఫిట్‌డైనమిక్స్ జిమ్ ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈజిమ్ యువతకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి జిమ్ ను యువత ఉపయోగించుకోని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కోవూరు నియోజకర్గంలో ఇటువంటివి ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని డాక్టర్ ప్రత్యూషా నాగార్జునను,రోహిత్‌ని ఆమె అభినందించారు. యువకులకు ప్రత్యేకంగా,యువతకు ప్రత్యేకంగా ట్రైనర్ల ద్వారా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని అన్నారు.ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,కమలాకర్‌రెడ్డి, డాక్టర్ నాగార్జున ప్రత్యూషా, రోహిత్ కుటుంబసభ్యులు, బిల్డింగ్ ఓనర్ చక్కా కిష్టయ్య జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా, వింజం రామనాయుడు వల్లూరు రాఘవరెడ్డి,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, రేబాల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివా సు లురెడ్డి, జొన్నవాడ సేవా కమిటి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, వింజం మహేష్‌నాయుడు, కౌన్సి లర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ మైనార్టీనాయకులు ఫర్వీనా, బండ్ల కొండయ్య,కిషోర్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## నేటి నుండి కోనలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### ..పూర్తయిన ఏర్పాట్లు ..బ్రహ్మోత్సవాలపై సేవా కమిటీ సమావేశం



పెంచలకోన(రాపూరు),మే8ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి ప్రారంభమైనున్నాయి. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబందించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయినాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్ల ఏర్పాటు, తాగునీటికి ప్రత్యేకంగా కుళాయిలు ఏర్పాటు వంటివి పూర్తి చేశారు. దీంతో పాటు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ఆలంకరించారు. ఉత్సవాలలో బాగంగా స్వామి,అమ్మవారి ఉత్సవ మూర్తులను గోనుపల్లిలోని స్వామి వారి ఆలయం నుండి పల్లకిలు మోసుకుంటూ గోల్లబోయిన స్వామి వారి ఆలయం వద్దకు తీసుకెల్తారు. అక్కడ స్వామి వారు తోలిదర్శనం గోల్లబోయిన స్వామికి ఇచ్చిన అనంతరం బోయిల గోవింద నామస్మరణల మద్య స్వామి వారు ఉభయదేవేరులతో కోనకు చేరుకుంటారు. కోన ముఖద్వారం వద్ద స్వామి,అమ్మవార్లకు ఆలయ అర్చక స్వాములు ఘన స్వాగతం పలికి స్వామి వారిని ఆలయం వద్దకు తీసుకెల్తారు. మద్యాహ్నం 12.30లకు స్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం(అభిషేకం),నిర్వహిస్తారు. సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. **బ్రహ్మోత్సవాల నిర్వహణపై సేవా కమిటీ సమావేశం** నేటి నుండి జరగనున్న శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలపై బుధవారం స్వామి వారి బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ తిరిపాల్ రెడ్డి ఆధ్యక్షతన పెంచలకోనలోని ఛైర్మన్ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఇందులో బాగంగా ముందుగా ఆలయ అర్చక స్వాములు సేవా కమిటీ ఛైర్మన్‌కు,సభ్యులకు వేదమంత్రాలతో ఆశీర్వ చనాలు ఆందజేశారు. అనంతరం సమావేశమైన బ్రహ్మోత్సవాల సేవా కమిటీ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, బోజనం,తాగునీరు వంటి సౌకర్యాలతో పాటు, క్యూలైన్లలలో ఎటువంటి తోపులాటలు జరగకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. దీంతో పాటు ఈ పర్యాయం స్వామి వారి ఉత్సవాలలో భక్తులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత లడ్డు పంపిణీపై కూడా చర్చించారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ సహకారంతో, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిల పర్యవేక్షణలో స్వామి వారి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైభవంగా నిర్వహించి విజయవంతం చేస్తామని సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, సిబ్బంది పులగల నరసింహా, సేవా కమిటీ సభ్యులు రంగినేని వెంకటరమణయ్య, పీర్ల సోమయ్య, బొట్టా హజరత్ నాయుడు,తోట క్రిష్ణయ్య, శ్రీశైలం భార్గవ రామ్, కిన్నెర నరసింహారావు, పెమ్మసాని సుగుణమ్మ, మోమిడి నరసింహులు, బోగులు బాస్కర రెడ్డి, బోతల శివ నాగేశ్వర రావు, దాసరి బాస్కర నాయుడు, యం.నవక్రిష్ణ చౌదరి, ఈతముక్కల యోగేశ్వర రావు తదితరులు వున్నారు.

## మూడు స్కీములు - ఆరు స్కాములతో కూటమి పాలన



**ఆత్మకూరు,మే7,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఆపార్టీ తమ వారికి లబ్ధిచేకూర్చేలా అన్ని పథకాలను అమలు చేస్తుందని, దీంతో మూడు స్కీములు -ఆరుస్కాములు గా కూటమి పాలన సాగుతుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరులోని మేకపాటి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రనజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్కీంలు ఏర్పాటు చేసి బిసి మహిళలను ఆదుకుంటామని చెప్పి పథకాలను ప్రవేశపెట్టారని అయితే కుట్టు మిషన్ల శిక్షణపేరుతో భారీ అవినీతికి తెరలేపారన్నారు.మహిళలకు కుట్టు శిక్షణ కోసం 221.08కోట్లు కేటాయించారని , అందులో ఒక్కో మహిళలకు శిక్షణకోసం 3వేలు, విషన్‌కోసం 4300ఇచ్చారని ఆ విధంగా చూసుకుంటే 75.06 కోట్లు అవుతుందని మిగిలిన 154కోట్లకు లెక్కలేకుండా పోయిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిలకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిచ్చారని, ఐబిసి నేస్తం, జగనన్న చేయూత, ఆసరా, అమ్మఒడి పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా ఆదుకున్నా మన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తమ కూటమి నేతలు ఏం చేస్తున్నారో గమనించాలని , మట్టి మాఫియాగా ఏర్పడి మైనింగ్ చేస్తూ ప్రవేట్ లే అవుట్‌లకు మట్టిని తోలి లక్షలు సంపాదిస్తున్నారని ఇంత యధేచ్ఛగా దోపిడి సాగిస్తున్నారో తెలుసుకోవాలన్నారు. సింహాచలంలోని అప్పన్నగుడి వద్ద గోడకూలి ఏడు మంది చనిపోయారని అసలు పిల్లర్లు లేకుండానిర్మాణం చేయడం అమాత్యులు, అధికారులందరూ పరిశీలించామని చెప్పి తర్వాత కూడా ఇలాంటి దురదృష్టకర సంఘటన జరగడం మీశాఖ పరిధిలో ఇది జరగడం అవినీతికి, దోపిడిని ప్రజలందరూ గమనిస్తున్నా రన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్‌సిక్స్ పథకాలు అమలుకు నోచుకోలేదని కానీ బిసిలను అడ్డంపెట్టుకొని భారీ దోపిడికి పాల్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ నాయకులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి,కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమా ర్‌రెడ్డి, సి.హెచ్.వెంకటేశ్వర్లు , యస్దానిబాషా, పట్టణ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## డిఇఒను కలిసిన శేషం



మర్రిపాడు,మే7,ప్రభాతవార్త: జిల్లా విద్యాశాఖాధికారి బాలా జీరావ్‌ను ఆయన కార్యాల యంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్ బుధవారం మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శేష ం సుద ర్శన్ మాట్లా డుతూ ఈసం వత్సరం విడుదలైన 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు మంచి ఫలి తాలు సాధించారని ఫలితంగా ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని శేషం పేర్కొన్నారు.అంతేకాక బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేలా చొరవ తీసు కోవాలన్నారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు చేపడుతుందని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలని శేషం సుదర్శన్ కోరారు.

## బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోస్టర్లను ఆవిష్కరించి ఎమ్మెల్యే



**కావలి, మే7 ప్రభాతవార్త** మిస్టర్ సింహపురి స్టీల్‌మేన్ బాడీబిల్డింగ్ ఛాంపి యన్షిప్ 2025కు సంబంధించిన పోస్టర్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. బుధవారం కావలి టిడిపి కార్యాలయంలో ఈ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు జూన్ 22వ తేది సాయంత్రం కావలి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో జరుగుతుందని తెలిపారు. వ్యాయామంలోనే నవజీవన ప్రమాణాలు చిగురిస్తాయన్నారు. క్రమశిక్షణ, వ్యాయామం మానవ జీవనశైలిని మారుస్తుందన్నారు. మనిషి జీవితంలో ఆరోగ్యం ఎంత ముఖ్యమో తెలుసుకోవాలన్నారు. ఎవరైనా డబ్బు సంపాదించడం తేలికేగాని ఆరోగ్యాన్ని పొందడం అంత సులువు కాదన్నారు. కఠోరదీక్ష, సమయపాలనతో కూడిన వ్యాయామంతో అది సాధ్యమవుతుందన్నారు. వ్యాయా మంతో వచ్చే ఆరోగ్యం వల్ల చక్కటి శరీరసౌష్ఠవం కలిగి మనసు ఉల్లాసంగా, ఉత్తేజంగా ఉంటుందన్నారు. ఎటువంటి అనారోగ్యాలు దరిచేరనివ్వదన్నారు. ప్రతి మనిషికి నేను ఫిట్‌గా ఉన్నాను అనే భరోసా వ్యాయామం వల్లే వస్తుందన్నారు. వ్యాయామం-ఆరోగ్యం నినాదంతో జూన్ 22వతేది పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వ్యాయామ ప్రదర్శన కనువిందు చేయబోతుందన్నారు. ఈ సంస్థ అధ్యక్షుడు కె.మాధవరెడ్డి, ఆర్గనైజర్స్ కార్యదర్శి బి.జగన్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, మే7 ప్రభాతవార్త** కావలి పట్టణం వెంగళరావనగర్‌లోని నవవికాస్‌వద్ద శివాలయం సమీపంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలలో బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అందరికి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు, శానం హరి, నాయుడు రాంప్రసాద్, తిరివీధి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తిని ఢీకొన్న కారు

### - వ్యక్తికి తీవ్ర గాయాలు

**తోటపల్లిగూడూరు, మే 7, ప్రభాతవార్త** మండలంలోని కోడూరు పంచాయతీలో మహాలక్ష్మీపురంలో ఉన్న కరెంటు సబ్ స్టేషన్ సమీపంలో నెల్లూరు నుంచి వ్యక్తి ఫుల్‌గా మద్యం సేవించి కారు నడుపుకుంటూ వస్తూ ఉండగా అదేరూట్లో మహాలక్ష్మీపురం నుంచి ఇరుకంపల్లి అరుంధతి వాడికిచెందిన వ్యక్తి నడుచుకుంటూ వెళ్తుండగా కారు అతనినిఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న కొంత మంది స్థానికులు గాయపడిన వ్యక్తిని స్థానికంగా ఉన్న ఫ్రైవేటు వైద్యశాలకు తరలించారు.కారు నడిపిన వ్యక్తిని స్థానికులు పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇచ్చి అతనిని పోలీసులకు అప్పగించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## విప్లవ యోధుడు అల్లూరి వర్ధంతి వేడుకలు



**వింజమూరు, మే 7, ప్రభాతవార్త** అగ్గి పిడుగు విప్లవ యోధుడు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ క్రాంతి పథం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శ్రీనివాసరెడ్డి సిబ్బందితో కలిసి అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం కృష్ణారావు ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మహాశక్తిగా మన్యం వీరునిగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడన్నారు. మన్యం ప్రాంతంలో ఉన్న వీరులను ఒక్కొక్కరిని ఒక్క సైనికునిగా తయారు చేసి స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారిని ఎదిరించారన్నారు. దేశం కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలారన్నారు. అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వారిని ఎదిరించి వారి తుపాకులకు బలై పోయిన విప్లవ వీరునిగా భరతమాత ముద్దుబిడ్డగా పేరు తెచ్చుకున్నారన్నారు. అలాంటి వీరుని వర్ధంతి జరుపుకోవడం మన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వివి సుబ్బారెడ్డి, వెలుగు సిబ్బంది, స్వయం సహాయక సంఘ సభ్యులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై గేదెలు మృతి



**వింజమూరు, మే 7, ప్రభాతవార్త** వింజమూరు మండలం బుక్కా పురం గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి రెండు గేదెలు మృతి చెందాయి. మండలంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షంతో విద్యుత్ తీగలు తెగిపడిపోయాయి. బుధవారం గ్రామంలోని కాటం శ్రీనివాసులు రెడ్డి, పొలిమేరు మల్లిఖార్జునలకు చెందిన గేదెలు ఉదయాన్నే పొలానికి వెళ్తుండగా తెగిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే గేదెలు మృతి చెందాయని వారు తెలిపారు. తమ జీవనాధారానికి ముఖ్యమైన గేదెలు మృతి చెందడంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గేదెలు సుమారు రూ.1,60,000 విలువ ఉంటుందని వారు తెలిపారు. అకాల వర్షానికి గురై గేదెలు మృతి చెందడంతో ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీవీరబ్రహ్మేంద్రుని ఆరాధన ఉత్సవాలు



**వింజమూరు, మే 7, ప్రభాతవార్త** వింజమూరులోని విరాట్ నగర్ నందు వేంచేసి యున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉభయ దాతలు కోదూరు పోలిరెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకములు, పూజా కార్యక్రమాలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు కర్నూలు జిల్లా బనగానపల్లెలో గరిమిరెడ్డి అచ్చమ్మ ఇంటిలో గోవుల కాపరిగా ఉండి రవ్వల కొండలో గుహలో ఉండి కాలజ్ఞానం రచిస్తూ అచ్చమ్మకు జ్ఞానాన్ని ప్రసాదించాడని చెబుతారు. ఆరాధన ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చదరంగంతో జ్ఞాపకశక్తి మెరుగు



**వింజమూరు, మే 7, ప్రభాతవార్త** చదరంగం అనేది ఒక వ్యూహాత్మకమైన బోర్డు ఆటగా జ్ఞాపకశక్తి విషయంలో చురుకుగా ఉంటుందని గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిర కార్యక్రమంలో భాగంగా 9వ రోజు చద రంగంపై శిక్షణ నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులు ఇద్దరు ఒక జట్టుగా ఏర్పడి ఈ చదరంగాన్ని ఆడారు. చదరంగం అనేది ఒక క్రీడా శాస్త్రీయ ఆలోచన, కళల యొక్క అంశాల కలయికతో కూడిన అత్యంత పురాతనమైన మేధోపరమైన, సాంస్కృతిక ఆటలలో ఒకటి అని తెలిపారు. చదరంగం అనేది ప్రపంచ వ్యాప్తమైన ఆట ఇది న్యాయంగా సమ్మిళితంగా, పరస్పర గౌరవాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. చదరంగం అనేది ఇద్దరు ఆటగాళ్లు వ్యూహాత్మంగా ఆడే ఆట అని దీనిలో లక్ష్యం వివిధ రకాల ఆడే పావులను ప్రతి ఒక్కటి నిర్దేశించిన సాధ్యమైన కదలికలతో ప్రత్యర్థి కింగ్ పావును పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న స్క్వేర్ బోర్డు చుట్టూ తరలించడం నేడు ఆట యొక్క సుమారు రెండు వేల కంటే ఎక్కువగా గుర్తించదగిన వైవిధ్యాలు ఉన్నాయన్నారు. చెస్ సంభాషణ సంఘీభావం ,శాంతి సంస్కృతిని పెంపొందించడానికి ఒక ముఖ్యమైన వేదికను అందిస్తుందనితెలిపారు.చదరంగం విద్యార్థుల యొక్క ఆలోచనశక్తిని మేధా సంపత్తిని సమకూరుస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఉన్నారు.

## ఏ పి ఎస్ జి జి ఓస్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు వర్ధంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మే 7, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర ఏ పి ఎస్ జి జి ఓస్ అసోసియేషన్ స్ఫూర్తితో విప్లవ వీరుడు అల్లూరి సీతా రామ రాజు వర్ధంతి వేడుకలు నెల్లూరు ఎన్ జి ఓ భవనం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు సీతారామ రాజు గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు కార్యదర్శి రామకృష్ణ అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ కోశాధికారి ప్రసాద్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంచలయ్య, ఉపాధ్యక్షులు కిరణ్, నెల్లూరు నగర అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, కార్యదర్శి మార్కండేయులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజల దాహార్తినీ తీర్చేందుకు చల్లనీ తాగునీరు



**రాపూరు,మే8ప్రభాతవార్త** వివిద పనుల నిమిత్తం రాపూరుకు వచ్చే మం డలంలోని ప్రజల దాహార్తినీ తీర్చే నిమిత్తం చల్లనీ తాగునీటి చలివేంద్రాన్ని రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవానితో కలసి సర్పంచ్ భూపతి జయమ్మ బుదవారం ప్రారంబించారు. స్థానిక బాలజీ కళ్యాణ మండపం ఎదురుగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల దాహర్తిని తీర్చే నిమిత్తం చల్లని కూలింగ్ వాటర్‌తో రాపూరు పంచాయితీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రంలో ఒక వ్యక్తి ఎప్పుడు వుండి ప్రతి ఒక్కరికి తాగునీరు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పెంచలకోన బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు కూడా తాగునీటికి ఇబ్బంది పడకుండా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కవిత,యంపీడీఓ కార్యాలయం పరిపాలనాధికారిదశరధ రామి రెడ్డి,7వ వార్డు సభ్యురాలు ఆరీఫా,ఆరోగ్య కార్యకర్త రాజ్యలక్ష్మీ, ఫిషరిష్ అసిస్టెంట్ కమల, గిరిజన నాయకుడు భూపతి జయరామయ్య తదితరులున్నారు.

## మంత్రి ఆనంకు ఘనస్వాగతం



**అనంతసాగరం,మే7,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయం నుంచి పెన్నా డెల్టాకు బుధవారం నీటిని విడుదల చేసే కార్యక్రమానికి వి చ్చేసిన రాష్ట్ర దేవాదాయ-ధర్మా దాయ శాఖామంత్రి ఆనం రామానారాయ ణరెడ్డిని సోమశిల ప్రాజెక్ట్ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి ఘనంగా శాలు వాతో సన్మానించి , పూలబొకే అందజేశారు.

## నేడు లేగ దూడల ప్రదర్శన



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్ర దర్శన నిర్వహించడం జరుగు తుందని పశు సంవర్ధక శాఖ అసి స్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. ఈ సందర్భంగా బు ధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కోవూరు పరిధిలో ఉన్న పాడి రైతులు తమ లేగ దూడలు తీసుకుని వచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొని బహుమతులు పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. లేగదూడలు సంబంధించి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నారుమడుల పట్ల రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ప్రస్తుతం వరినారు మడులు మూడవ వంతు పూర్తయ్యాయని దీనిని సంబంధించి సస్యరక్షణ పట్ల రైతులు వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు తీసుకో వాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని పలు పొలాలను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎక్కువగా కెఎన్ఎం 1632 రకం నారు మడులు వేశారన్నారు. నారుమడుల్లో ఎక్కువగా మోముపిప్పి, రెక్కల పురుగులు కని పిస్తున్నాయన్నారు. పైరు లేత దశలో ఉన్నట్లయితే వేప నూనెను పిచికారి చేసుకోవాలన్నారు. పైరు కొంచెం పెరిగినట్లయితే క్లోరిఫైరిపాస్ 2.5 మి.లీ.. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వేప నూనె వలన ఆడ రెక్కల పురుగులు వికర్షింపబడతాయన్నారు. ప్రస్తుతం ఎండ వేడిమి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆకునల్లి ఉధృతి సోకే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ప్రతి రోజూ నారుమడులను గమనించుకోవాలన్నారు. ఒకవేళ నారుమడిలో ఆకునల్లి గమనిస్తే ప్రొఫినోపాస్ 2 మి.లీ.. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు చైతన్య, రాజశేఖర్, రైతులు ఉన్నారు.

## మన్యం వీరునికి ఘన నివాళులు



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆ మహనీయుడు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, ఏపీఎం సుబ్బరాజు, సీనియర్ అసిస్టెంట్ సురేష్, టైపిస్ట్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ రాధ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి కొత్తగా రేషన్ కార్డుల కొరకు సంబంధిత గ్రామాల్లో ఉన్న గ్రామ సచివాలయాల్లో అర్హత కలగిన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉన్న రేషన్ కార్డుల్లో అదనంగా సభ్యులను చేర్చుకునే అవకాశం , మృతి చెందిన వారు, వివాహం చేసుకుని వెళ్లిన వారు సభ్యులను తొలగించే అవకాశం, అదేవిధంగా రేషన్ కార్డులో అడ్రస్సులు చేసుకునే అవకాశం కూడా ప్రస్తుతం ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కౌమార దశలో ఉన్న బాలికలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, మే 7 ప్రభాత వార్త :** కౌమార దశలో బాలికలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు సచివాలయం పరిధిలోని లేగుంటపాడు గిరిజన కాలనీలో బుధవారం కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా కౌమార దశలో ఉన్న బాలికలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలు ఎటువంటి ఆకర్షణలకు, సెల్‌ఫోన్ మాయలో పడవద్దన్నారు. ప్రధానంగా ఈ సమయంలో బాలికలు అనేక జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కిశోరి వికాసం కార్యక్రమం ద్వారా కిశోర బాలికలు తమ జీవితంలో, సమాజంలో ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఏఎన్ఎం కళావతి కౌమార దశలో ఉన్న బాలికలకు ఆరోగ్య పరిరక్షణ , తదితర అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, భవాని, అపర్ణ, మనీషా, తదితరులు ఉన్నారు.

**- కిశోరి వికాసం కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం కిశోరి వికాసంపై కిశోర బాలికలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్త ప్రశాంతి చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో బాలికలే లక్ష్యంగా అనేక మోసాలు చేయడం ఎక్కువైందన్నారు. ప్రేమ పేరుతో కొందు వారిని వంచనకు గురి చేస్తున్నారని, ఇటువంటి వారి పట్ల కిశోర బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ సమయంలో అవగాహన అవసరమన్నారు. మూడవ సచివాలయ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## కిశోరి వికాసం కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :**కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం కిశోరి వికాసంపై కిశోర బాలికలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్త ప్రశాంతి చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో బాలికలే లక్ష్యంగా అనేక మోసాలు చేయడం ఎక్కువైంద న్నారు. ప్రేమ పేరుతో కొందు వారిని వంచనకు గురి చేస్తున్నారని, ఇటువంటి వారి పట్ల కిశోర బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ సమయంలో అవగాహన అవసరమన్నారు. మూడవ సచివాలయ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## మధుసూధన్ చిత్రపటానికి నివాళులర్పించిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు



**కావలిరూరల్, మే 7 ప్రభాతవార్త** పహల్గామ్ ఉగ్రదాడిలో మృతిచెందిన కావలి పట్టణానికి చెందిన సోమిశెట్టి మధుసూధన్ చిత్రపటానికి బుధవారం వివిధ స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాష ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పూలమాల లువేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆయన భార్య కామాక్షి, వారి తల్లిదండ్రులు సోమిశెట్టి తిరుపాలు, పద్మావతి, వారి పిల్లలను, కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మాట్లాడారు. ఉగ్రవాద దాడుల్లో మధుసూధన్ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన లేనిలోటు ఎవరూ తీర్చలేనిదని ఆ కుటుంబంనకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అన్నివిధాలా అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సమ్మను వెంకటసుబ్బయ్య, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు డాక్టర్ రమణయ్య, మొగల్ సలీంబేగ్, దిలీప్‌కుమార్, ఎంవి ప్రసాదరావు, దామా మధుసూధన్‌రావు, సయ్యద్ ఘనీబాష, మహబూబ్‌బాష, రమేష్, ఒట్టూరు మస్తానయ్య, సామాజిక కార్యకర్తలు ఎం.మాలకొండారెడ్డి, శారద, విశ్రాంత ఉద్యోగి ప్రభాకర్, దేవరకొండ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ వికాసం అవగాహన



**CHANGE OF NAME**
**PIET PAUL HEMERIJCKX** (Old Name) **S/o PHILEMON DEVASAGAYAM** (Old Name) Resident of D. No-26-3-1044, Sri Hari Kota colony, Near AIMS School, B.V. Nagar, Nellore city, SPSR Nellore District, Andhra Pradesh - 524004, India I have changed my name as **PHILEMON PIET PAUL HEMERIJCKX** (New Name) S/o. SAMATHANAM PHILEMON (New Name) dated: 07-05-2025.

**విడవలూరు, మే 7, ప్రభాతవార్త :** మండలం ముదివర్తి పంచా యితీ కార్యాలయంలో కిషోర్ వికాసం బాలికలకు అవగాహన కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికలు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అలాగే వ్యక్తిగత శుభ్రత పాటించాలి,గుడ్‌టచ్,బాడ్‌టచ్ తెలుసుకోవాలన్నారు. బాల్యవివాహాలపై వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు తిరుపతమ్మ, లావణ్య, సులోచనమ్మ, శారద, హేమలత, ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు వ్యాయామం ఆరోగ్యం



**కొడవలూరు, మే 7 ప్రభాతవార్త:** మండల కేంద్రం గ్రంథాలయంలోని విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ పై అవగాహన కార్యక్రమం లైబ్రరీన్ కె.రాజేశ్వరి నిర్వహించారు. విద్యార్థులకు నీతి కథలు, తెలుగు పదాలు గురించి అవగాహన కల్పించారు. చిన్నతనం నుండి విద్యార్థులు మంచి అలవాట్లు చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటుంది.

## కిషోర్ బాలికలకు అవగాహన



**విడవలూరు, మే 7, ప్రభాతవార్త :** మండలంలోని పార్లపల్లి గ్రామంలో కిషోర్ వికాస కార్యక్రమం సూపర్వైజర్ సుమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషోర్ బాలికలు 18 సంవత్సరాల వరకు వివాహాలు చేసుకోవడం మంచిది కాదని వివరించారు. వేసవికాలంలో దుస్తులు, మంచి ఆహారం తీసుకోవాలని చూపించారు. అంగన్వాడి కార్యకర్తలు ఎం. లక్ష్మి, పి. సుప్రజ, ఏ.అరుణకుమారి,పి.పద్మ, ఆర్. లక్ష్మి పాల్గొన్నారు.

## వేసవిలోనూ విద్యార్థులపై శ్రద్ధ



**కొడవలూరు, మే 7, ప్రభాతవార్త :** మండలం గండవరం ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు గుంజి నాగభూషణం వేసవి సెలవుల్లో వెనుకబడిన విద్యార్థుల ఇళ్లను సందర్శించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు. 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత హిందీ లో సాధించడం జరిగింది. రాబోయే సంవత్సరంలో కూడా 100 శాతం సాధించాలనే ఆశయంతో 9 వ తరగతి నుండి 10 వ తరగతికి వచ్చే వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి తాను రచించిన బునియాద్ పుస్తకాలను ఇచ్చి, వేసవి సెలవుల్లో దానిని చదువుతూ, రోజూ ఒక పేజీని చూసి రాయమని చెప్పడం జరిగింది. ఏమైనా సందేహాలు వుంటే ఫోను ద్వారా నివృత్తి చేసుకోమని చెప్పడం జరిగింది. వేసవి సెలవుల్లో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు తెలియపరచడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు హిందీ ఉపాధ్యాయుడు నాగభూషణంను అభినందించారు.

## బాలికలకు వేసవి వికాస అవగాహన



**కొడవలూరు, మే 7, ప్రభాతవార్త :** మండలం రామన్నపాలెం పంచాయతీలోని అంగన్వాడి ఎస్టి కేంద్రంలో బాలికలకు రుతుక్రమం గురించి అవగాహన సూపర్వైజర్ నిర్మల కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి తద్వారా ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. మహిళ పోలీస్ ప్రభావతి, ఆశా వర్కర్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాయింట్ డైరెక్టర్‌ను కలిసిన మత్స్యకారులు



**విడవలూరు, మే 7 ప్రభాతవార్త:** మండలంలోని ఊటుకూరు పెద్ద పాలెం పంచాయితీ గ్రామానికి చెందిన మత్స్యకారులు బుధవారం మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ శాంతిను కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు భరోసా ఆలస్యం జరుగుతుంది కాబట్టి వెంటనే ఏర్పాటు చేయాలన కోరారు. దీంతో స్పందించిన జెడి త్వరలోనే మత్స్యకారులకు భరోసా అందించే విషయంలోచర్యలు తీసుకుంటామని ఆమె హామీఇవ్వడం జరిగింది. దీంతో మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. మినంగారి గారి బాబు, కొండూరు చిరంజీవి,అక్కయ్యగారి నరసింహ, శ్రీహరికోట నాగభూషణం, గ్రామ పెద్దలు యాదయ్య, ఏడుకొండలు, మేకల చిరంజీవి, ముత్యాల పోలయ్య, బుచ్చం గారి పెద్ద నాగురయ్య పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ శిక్షణ : ఏవో వెంకట కృష్ణయ్య



విడవలూరు, మే 7, ప్రభాతవార్త : మండల కేంద్రం గ్రామ సచివాలయంలో వ్యవసాయ గ్రామ సహాయకులకు అన్నదాత సుఖీభవ శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి పథకం కింద కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 20,000 అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందిస్తున్నాం ప్రతి రైతుకు సహాయకులు అవగాహన కల్పించాలని వివరించి రైతు ఈ పథకాన్ని పొందాలంటే ఆధార్, వన్ బి అడంగల్ పొందుపరచాలని తెలిపారు.

## సబ్సిడీపై రైతులకు పనిముట్లు పంపిణీ



**అల్లూరు,మే 7,ప్రభాతవార్త:** రైతాంగానికి సబ్సిడీపై పనిముట్లను బుధవారం అల్లూరు వ్యవసాయ శాఖ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సోమశిల డిస్ట్రిబ్యూటరి ఛానల్ వైస్ ఛైర్మన్ బీద గిరిధర్. కావలి డివిజన్ వ్యవసాయ శాఖ ఏడి నాగరాజు. ఎంపీడీవో రజనీకాంత్. ఎంపీపీ దర్శి గుంట శశిరేఖ ముఖ్య అతిథులుగా విచ్చేసి రైతులుకు అందజేశారు ముందుగా రెండో పంటకు రైతులకు నీరు అందించే కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మోపూరు మట్టం వద్ద గంగమ్మకు జల హారతి కార్యక్రమం చేపట్టి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు బీద గిరిధర్ ఎంపీడీవో రజనీకాంత్ తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అల్లూరు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పలగాటి శ్రీనివాసులు రెడ్డి. మేడ కృష్ణారెడ్డి. సామంతుల పరంధామ రెడ్డి. రేబాల శంకర్ రెడ్డి. ఏలూరు సుధాకర్ రెడ్డి. రామిశెట్టి కృష్ణ చైతన్య. బండి శ్రీనివాసులు రెడ్డి. కలికి శేఖర్ రెడ్డి. నీలపరెడ్డి హరీష్ కుమార్ రెడ్డి. బిట్రగుంట వెంకట చైతన్య రెడ్డి. మేడ శ్రీనివాసులు రెడ్డి. బత్తుల భక్తవత్సల రెడ్డి. పెనుమల్లి శ్రీనివాసులు రెడ్డి. మునిరాజా. కత్తుల కిరణ్. కత్తుల శ్రీకాంత్. ఎస్కె ఇస్మాయిల్. ఎస్కె నజీర్ భాష. ఎస్కెఖదీర్. తోటశ్రీహరి.ఆట తిరుమల.తోట శీనయ్య. ముంతరమేష్. రుద్రయ్య. అంబటి రాజేంద్ర. ఎందేటి హరికృష్ణ. చాగంటి రామకృష్ణ రెడ్డి. కావలి జగన్మోహన్. చెంతాటి రాజశేఖర్ బాబు. గుమ్మడి పుట్టయ్య. ఇరిగేషన్ ఏఈ సుదీర్. వ్యవసాయ శాఖ సిబ్బంది అల్లూరు మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ వాసవీ మాతకు పుష్పయాగం

**బుచ్చి మే 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ వాసవీ నగర్‌లో కొలువైవున్న శ్రీ వాసవీ మాత సన్నిధిలో జరుగు తున్న జన్మదిన మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారికి వివిధ రకాల పరిమళ పుష్పాలతో పుష్ప యాగం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ప్రభాకర్ స్వామి నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. అనంతరం సహపంక్తి బోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు. అనంతరం రాత్రికి పెద్దఎత్తున గ్రామోత్సవం నిర్వహించారు.



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

**బుచ్చి మే 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లోని కట్టుబడిపాళెంలో బుధవారం ఉదయం చలివేంద్రాన్ని డాక్టర్ చీదరాల చెన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చేందుకే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొన్ని సంవత్సరాల నుండి ఈ చలివేంద్రాన్ని షేక్ ఖాజారంతుల్లా సహాయ సహకారాలతో కట్టుబడిపాళెం యువత ఉత్సహంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తుమన్నామని , సర్వేజన సుఖినోభవంతు అని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు సమాజ హితానికి తోడ్పాటును అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో గుంజి భువనేశ్వర్‌కుమార్, ఆమారి వెంకటరమణయ్య, రామిశెట్టి సుబ్రహ్మణ్యం, సాదేపల్లి రాజశేఖర్, తూపిలి వెంకటరత్నం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా సామూహిక లక్ష కుంకమార్చన

**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వైశ్యాక శుద్ధ దశమి పర్వదినం సందర్భంగా అమ్మవారి జన్మదినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులచే సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించారు. అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా అమ్మవారు బంగారు చీరతో దర్శనమిసారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కారంశెట్టి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి సులోచనమ్మ, కుమారులు రవి, కిరణ్, అశోక్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకవర్గం ఛైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు సీహెచ్ వెంకటసుబ్బయ్య, కార్యదర్శి ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, భక్తులు ఉన్నారు.



## ప్రజా పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం సందర్భంగా ప్రతి సోమవారం వివిధ మండలాల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అధిక సంఖ్యలో అర్జీదారులు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి నెల రెండు మండలాల్లో డివిజన్ స్థాయిలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డీవో నాగసంతోష్ అనూష తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా విజ్ఞప్తుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ప్రతి నెల రెండు మండలాల్లో ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. దీని వలన మండలాల నుంచి జిల్లాకు వచ్చే అర్జీదారుల సంఖ్య తగ్గుతుందన్నారు. నెల్లూరు డివిజన్‌లో ఏ మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేది ముందుగా ఆయా మండల ప్రజలకు తెఇయజేయడం జరుగుతుందన్నారు. ఈ పరిష్కార వేదికలో భూములకు సంబంధించిన రీ సర్వే ఇతర సమస్యలను ఈ వేదిక ద్వారా సులువుగా పరిష్కరించుకునే అవకాశం కల్పించడం జరిగిందని, దీనిని ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాసర్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, రీ సర్వే డీటీ మధుసూదన్‌రావు, ఎలక్షన్ డీటీ రవి, సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పేద ప్రజల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి

### చంద్రబాబు నాయుడు

**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో విదేశాల్లో ఉన్నత విద్య చదివే విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం కోసం అంబేద్కర్ విదేశీ విద్య పథకం ప్రవేశపెడితే 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిలిపివేసిందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు తప్పనిసరి పరిస్థితుల్లో ఈ పథకానికి జగనన్న విదేశీ విద్య పథకం అని పేరు మార్చి ఆచరణ సాధ్యం కాని నిబంధనలు పెట్టి ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎప్పుడూ పేద ప్రజల గురించే ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ , కాపు విద్యార్థుల కొపకు విదేశీ విద్య పథకాన్ని పునరుద్దరించాలని నిర్ణయించారన్నారు. ఈ పథకానికి అంబేద్కర్ విదేశీ విద్య నిధి అని పేరు పెట్టారన్నారు. ఈ పథకం కింద విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదువుకునే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 25 లక్షలు, బీసీ మైనార్టీ విద్యార్థులకు 20 లక్షలు, ఈబీసీ కాపు విద్యార్థులకు 5 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం చేయాలని, ఎక్కువ మంది విద్యార్థులకు ఉపయోగపడేలా నిబంధనలు రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడం పట్ల ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు చేసుకున్న తల్లులకు ఎన్టీఆర్ బేబీ కిట్స్ అనే పథకం ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా పుట్టిన బిడ్డ సంరక్షణ కొరకు ఉపయోగపడే 11 రకాల వస్తువులను తెలుగుదేశం ప్రభుత్వం ఉచితంగా అందిస్తే ఈ పథకాన్ని కూడా 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పేరు మార్చి కొద్దిరోజులు అమలు చేసి 2021లో పూర్తిగా నిలిపివేసిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు చేసుకున్న తల్లులకు ఉపయోగపడేలా ఈ బేబీ కిట్స్ పథకాన్ని తిరిగి పునరుద్దరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అన్నారు. ఈ పథకం వలన ప్రతి ఏడాది దాదాపుగా నాలుగు లక్షల మంది తల్లులకు మేలు జరుగుతుందని, రూ. 1410 విలువ కలిగిన 11 రకాల వస్తువులను ఈ కిట్ల రూపంలో ప్రభుత్వంఉచితంగా అందజేస్తుందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**వింజమూరు, మే 7, ప్రభాతవార్త** వింజమూరు పట్టణంలో విరాట్ నగర్‌లో వేంచేసి యున్న శ్రీ మద్ది రాట్ పోతులూరి వీరబ్ర హ్మేం ద్రస్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. శ్రీ వీరబ్ర హ్మేంద్రస్వామి ఆరాధన మ హోత్సవాన్ని పురష్కరించుకుని బ్రహ్మంగారి ఆలయంలో బుధవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని తరించారు. స్వామివారి ఆశీస్సులు ఎమ్మెల్యేకి పురోహితులు అందించారు. ముందుగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ఘన స్వాగతం పలికారు. శాలువా పూలమాల ధరింపచేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉభయ కర్తలు కోడూరు పోలిరెడ్డి కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, తిరుపతి ఆచారి, వెంగయ్య, మలినేని పవన్ ప్రసాద్, భక్తులు ఉన్నారు.



## మనుబోలుపాడు రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఆర్ఐ శివ

**దగదర్తి, మే 7, ప్రభాతవార్త** దగదర్తి మండల పరిధిలోని రేషన్ షాపులను అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా మనుబోలుపాడులో గల రేషన్ షాపు నంబరు 5ను ఆర్ఐ శివ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అవకతవకలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వీఆర్వో ఉన్నారు.



## జడ్పీలో అల్లూరి సీతారామరాజుకు ఘనంగా నివాళులు

**నెల్లూరు కలెక్టరేట్, మే 7, ప్రభాతవార్త** నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఈవో మోహన్ రావుతో కలిసి అల్లూరికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్డీవో అనూష పర్యవేక్షణలో పోలీసులు మాక్ డ్రిల్

**నెల్లూరు కలెక్టరేట్, మే 7, ప్రభాతవార్త** నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రజలపై దాడి జరుగుతున్న సమయాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, సురక్షితంగా బయట పడేందుకు నెల్లూరు ఆర్డీవో అనూష పర్యవేక్షణలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రయాణికులకు మాక్ డ్రిల్ పట్ల అవగాహన కల్పించారు. దాడి జరుగుతున్న సమయంలో సైరన్ మోగినప్పుడు కింద పడుకోవడం, దూరంగా పారిపోవడం, సెల్ ఫోన్లు , లైట్లు ఆఫ్ చేయడం వంటి జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీవో అనూష, అర్బన్ తహసీల్దార్ షఫీ మాలిక్ ఆర్టీసీ ఆర్ఎం మధుబాబు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అంకురార్పణతో ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అంకురార్పణ పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పున:నిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ ఈవో దర్గయ్య, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



## పిడుగుపాటు మృతునికి రూ.4 లక్షల ఆర్థిక సాయం

**రాపూరు, మే 7 ప్రభాత వార్త** మండలంలోని బోజ్జనపల్లి పంచాయితీ పరిధిలోని రావిగుం టపల్లి గ్రామంలో గొర్రెల మేపేందుకు అడవికి వెల్లి సోమవారం మృతి చెందిన తాటిబోయిన చిన్నయ్య కుటుంబానికి బుధవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని బుధవారం ఆందజేశారు. పిడుగుపడి చిన్నయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పెంచలకోన దేవస్థానం సేవా కమీటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డిలు విషయాన్ని ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకోని వెల్లి నిరుపేద అయిన చిన్నయ్య కుటుంబానికి ప్రభుత్వం నుండి కొంత మేర ఆర్ధిక సాయం అందజేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకోని వెల్లి పిడుగు పడి మృతి చెందిన చిన్నయ్య కుమారునికి రూ. 2 లక్షల ఆర్ధిక సాయానికి సంబందించిన చెక్కును పెంచలకోన దేవస్థానం సేవ కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డితో కలసి ఆందేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు తహశిల్దార్ లక్ష్మీనరసింహం, టిడిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, బొజ్జనపల్లి మాజీ సర్పంచ్ పెంచల నరసయ్య, తదితరులున్నారు.



## అల్లూరికి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ

**నెల్లూరు క్రైమ్, మే 7, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యా లయంలో ఎస్పీ జి. కృష్ణ కాంత్ అల్లూరికి ఘన నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, పుష్పాభివందనలు సమర్పించి, మోనంగా శ్రద్ధాంజలి ఘటిం చారు. మన్యం ప్రజల హ క్కుల కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన ధీరుడు.. చైతన్య జ్యోతి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. గెరిల్లా యుద్ధతంత్ర కళనుఉపయోగించి బ్రిటీష్ సైన్యానికి ముచ్చెమటలు పట్టించిన "మన్యం వీరుడు"గా అభివర్ణించారు.



## అధునాతన సౌకర్యాలతో సురక్ష హాస్పటల్ ఏర్పాటు అభినందనీయం

### డాక్టర్ గుత్తా సంతన్ హర్ష యువతరానికి స్ఫూర్తిదాయకం :ఎమ్మెల్యే

**బుచ్చి మే 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లాంటి చిన్న టౌన్‌లో గుత్తా శ్రీనివాసులు కుమారుడు డాక్టర్ గుత్తా సంతన్ హర్ష ఎం.ఎస్ జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్ కార్పోరేటు హాస్పటల్‌కి దీటుగా హాస్పటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంసించారు. హాస్పటల్ ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతు ఇటువంటి యువ డాక్టర్లకు మహానగరాలలో కార్పోరేటు హాస్పటల్ల్స్ మంచి మంచి అవకాశాలు వుంటాయి కాని హర్ష వాటన్నింటిన వదులుకొని కొంత సేవా భావంతో బుచ్చిలో వైద్యశాల పెట్టడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజలకు కూడా ఈ హాస్పటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కున్నారు.అనంతరం గుత్తా శ్రీనివాసులు మాట్లాడుతు స్వగ్రామంలో హాస్పటల్ పెట్టించాలన్న నాకల నెరవేరిందని అన్నారు. బుచ్చి ప్రజలకు సేవాచేయాలన్న నాకుమారుడు హర్ష కొరికకూడా అదేనని అన్నారు. సురక్ష మల్టిస్పెషాల్టి ద్వారా పేద ప్రజలకు వీలైనంత వరకు సేవలు అందిస్తామని అన్నా రు.ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,కమలాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్ధానం మాజీ ఛైర్మ న్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఎం.విశేషయ్య,బత్తల హరికృష్ణా,వింజం రామనాయుడు వల్లూరు రాఘవరెడ్డి,వైస్‌ఛైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, రేబాలనాయకులుశ్రీకాంత్‌రెడ్డి,శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ సేవా కమీటిసభ్యులు తిరువాయిపాటి నందకుమార్,వింజం మహేష్‌నాయుడు,కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ మైనార్టీనాయకులు ఫర్వీనా, బండ్ల కొండయ్య,కిషోర్, పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.





## అన్ని డివిజన్లలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి :కమిషనర్ వై.ఓ. నందన్





**నెల్లూరు కార్పొరేషన్,మే 7 ప్రభాతవార్త:**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతి 14 రోజులకు ఒకసారి ఫాగింగ్ ప్రక్రి యను అమలు చేస్తూ, ఆయిల్ బాల్స్ పిచికారి, గంబు జియా చేప పిల్లల పెంపకం తదితర కార్యక్రమాలతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ. నందన్ సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాం డ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారంనిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి. నారాయణ సూచనల మేరకు హ్యాండ్ ఫాగింగ్ మెషిన్ల ద్వారా ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 7 గంటల వరకు మాత్రమే ఫాగింగ్ ప్రక్రియను అన్ని డివిజన్లలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిపే ఫాగింగ్ ప్రక్రియ పూర్తి వివరాలను కార్యాలయంలోని ఉన్నతాధికారులకు తప్పనిసరిగా నివేదికలను నివేదించాలన్నారు. దోమల నివారణ కోసం చేపడుతున్న ఫాగింగ్ ప్రక్రియలో శానిటేషన్ మేస్త్రీలు విధుల్లో బాధ్యతగా వ్యవ హరించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పరిధిలోని ఫాగింగ్ మిషన్ మరమ్మతులకు గురైతే సమీప సచివాలయం నుంచి మిషన్ను తీసుకుని, సమయానుకూలంగా వినియోగించుకుంటూ క్రమం తప్పకుండా అన్ని డివిజన్లలో ఫాగింగ్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులతో పాటు డ్రైను కాలువల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు తీసుకొని విషయంలో నగర ప్రజలకు అవగాహన కల్పించి కనెక్షన్లు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేయాలని, యజమానుల ఖర్చుతో స్థలాలను శుభ్రం చేయించి, ఖాళీ స్థలం పన్ను వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య,మలేరియా విభాగం అధికారి జిజియాబాయి, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెలోకి

**నెల్లూరు కార్పొరేషన్,మే 7 ప్రభాతవార్త:** మున్సిపల్ వర్క ర్స్ అండ్ ఎంప్లాయిస్ యూ నియన్ (సిఐటియు) ఆధ్వ ర్యంలో కార్పొరేషన్ కార్యాలయంలో ఎదుట బుధవారం మున్సిపల్ కార్మికుల సమస్యల పరి ష్కరించకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్ళటానికి కూడా సిద్ధంగా ఉమన్నామని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు వెల్లడించారు.ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా నెల్లూరు కార్పొరేషన్ దగ్గర మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ధర్నాని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని, చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషన్ చెల్లించాలని డి మాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత ఎనిమిది నెలల నుండి ప్రభుత్వా నికి మొరపెట్టుకున్న ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదు. ఇప్పటివరకు సంబంధిత మంత్రులకు అధికారులకు అనేక పర్యాయాలు అర్జీల రూపంలో తెలియజేశాము. గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. కార్మికులకు ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండా వారిని ఇళ్లకు పంపిస్తున్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచుతామని వాటిని పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరవధిక సమ్మెకు పోయేదానికి కూడా వెనకాడబోమని తెలియజేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ని కలిసి సమ్మె నోటీసును అందజేశారు. దేశవ్యాప్తంగా మే 20వ తేదీ జరుగుతున్న సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కే. పెంచల నరసయ్య, నగర గౌరవ అధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు, సిఐటి నా యకులు ఎం మాలకొండయ్య, సుధాకర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులుకామాక్షమ్మ, అశోక్, దేశమూర్తి, సుజాతమ్మ, వజ్రమ్మ, కొండమ్మ, భారతి, శ్రీనివాసులు,లోకేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణా శిబిరం

**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నందు గల దొడ్ల పద్మావతమ్మ శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాల్గొని పుస్తక పఠనం గా వించారు. విద్యార్థులకు దేశభక్తి గేయాలు పాడడం, నీతి కథలు చెప్పడం లాంటి కార్యక్ర మాలను గ్రంథాలయ అధికారి మంజుల నిర్వ హించారు.



## ఉల్లాసంగా వేసవి శిక్షణ శిబిరం

**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త** రంగనాయకులపేట నందు గల శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం ఉల్లాసంగా జరుగుతున్నాయి. విద్యార్థులుఈ శిక్షణ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని గ్రంథాలయ శాఖ ఇన్‌ఛార్జీ సరళ తెలిపారు. విద్యార్థులకు పుస్తక పఠనం, దేశభక్తి గేయాలు, డ్రాయింగ్, నీతి కథలు చెప్పడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆమె చెప్పారు.



## మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సోదరుడిని మాజీ మంత్రి పరామర్శ

**కొడవలూరు, మే 7, ప్రభాతవార్త :** నెల్లూరు మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు సోదరుడు వీరి సంపత్ కుమార్ కామెర్లతో నెల్లూరులో మాగుంట లేఅవుట్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయనను మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పరామర్శించారు. అలాగే వైద్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాలశంకర్ రెడ్డి , కోవూరు నియోజకవర్గ వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అన్నపల్లి ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.



## ఉగ్రవాదులతో చేతులు కలిపిన పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి

**అనంతసాగరం,మే7,ప్రభాతవార్త:** ఉగ్రవాదులతో చేతులు కలిపి మన భారతదేశాన్ని దెబ్బతీస్తున్న పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైదని రాష్ట్ర దేవా దాయ- ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సోమశిలలో జలాశయంనుంచి పెన్నా డెల్టాకు నీటిని విడుదల చేసేం దుకు వచ్చిన మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలో అగ్రదేశాల సరసన నిలుస్తున్న భారతదేశాన్ని దెబ్బతీయాలని పాకిస్తాన్ ఉగ్రవాదులతో చేతులు కలిపి కాశ్మీర్‌లోని పహలా ంగంలో ఉగ్రదాడికి పాల్పడిందన్నారు. ఈ దాడిలో 28మంద్రి ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు తగిన మూల్యం చెల్లించుకునే సమయం ఆసన్నమైందన్నారు. భారతీయులంతా దేశ భద్రత కోసం సంఘటితం కావాల న్నారు. మంగళవారం అర్ధరాత్రి పాకిస్తాన్ భూగంపై ఉన్న ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర్‌పేరుతో భారత సైన్యం అంతమొందించడం భారతదేశాన్ని సగౌరవంగా తలెత్తుకునేలా చేసిందన్నారు.ఉగ్రవాదం అంత మ య్యేవరకు ఇది కొనసాగుతుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదేశమని, ఆర్థికంగా అన్ని రంగాలో బలపడుతున్న భారత్‌ను ధైర్యంగా ఎదుర్కోలేక ఉగ్రదాడులను పాకిస్తాన్‌ప్రోత్స హిస్తుం దన్నారు. దేశ ప్రజలందరూ దేశ రక్షణకోసం భరత ప్రనభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రజలందరూ అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. సోమశిల ప్రజాఎక్ట్ ఛైర్మెన్ వేలూరు కేశవచౌదరి, ఉత్తరకాలువ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మెన్ మెటుకూరు కృష్ణారెడ్డి, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

